# భవిత

# అష్టమ శనితో చికాకులే

**డా॥ ఈడుపుగంటి పద్మజారాణి**
ఎమ్మెస్సీ (మాథ్స్), ఎం.బిఇడి, ఎం.ఏ (తెలుగు), ఎం.ఏ (సంస్కృతం) ఎం.ఏ (ఆస్ట్రాలజీ – గోల్డ్‌మెడలిస్ట్), పీ.జీ. డిప్లొమా ఇన్ ఇంజనీరింగ్ వాస్తు, ఎం.సి.వై.టి (యోగా), పీ.జీ. డిప్లొమా ఇన్ ప్రొఫెషనల్ కౌన్సెలింగ్, బీ.ఎల్.
జ్యోతిష్య వాస్తు పండితురాలు
శివం రోడ్, హైదరాబాద్. ఫోన్– 8143383814
www.padmajaastro.com



**నేను 23.2. 47వ సంవత్సరంలో తెనాలిలో పుట్టాను. నా భవిష్యత్తు ఏమిటి? జాగ్రత్తలు సూచించగలరు.**
**– షేక్ అబ్దుల్ కరీం, తెనాలి**

మీది మీనరాశి, ఉత్తరాభాద్ర నక్షత్రం, కుంభ లగ్నం. ప్రతి శుక్రవారం దేవాలయ సందర్శన మంచిది. ఇప్పటి దాకా ఎలా ఉందో ఇక ముందు అదే మీ భవితవ్యం. ఈ పాటికి అనుభవం మీద గ్రహించారు. ఇక ముందు మార్పు లేదు.

**నేను 31.08.72న ఉదయం 6.23కి పుట్టాను. గత 15 సంవత్సరాలుగా విద్య, ఉద్యోగ రంగాలలో నిలబడక అసంతృప్తిగా ఉన్నాను. రాహు దశ కారణం అని పెద్దలు చెప్పారు. ఇప్పుడు గురు దశ వచ్చినా పరిస్థితులలో మార్పు లేదు. అవివాహితుడిని. వివాహానికి, జీవితంలో ఎదుగుదలకీ పరస్పర సంబంధం ఉన్నదా? తెలియజేయండి.**
**– పారుపల్లి వేంకట నరసింహారావు, రాజమండ్రి**

మీది కృత్తికి 4వ పాదం, సింహ లగ్నం, గురుడులో శని నడుస్తోంది. ఈ దశ 2013 దాకా ఉన్నది. మీ జాతకానికి గురువు యోగకారకుడు, శని కళత్ర కారకుడు (7వ ఇంటి వాడు). తప్పకుండా 2011 నవంబర్ నాటికి మార్పు తథ్యం; గోమేధికం, నవరత్నాలు పగడం తీసేసి కుడి చేతి ఉంగరం వేలికి రూబీ, పుష్యరాగం ధరించి దక్షిణ ద్వారం లేకుండా చూడాలి.

**నేను 12.10.70లో మధ్యాహ్నం 2 గం॥30 ని॥లకి పుట్టాను. నేను ఏ పని చేసినా కలిసి రావడం లేదు. నా భవిష్యత్ కొంచెం చెప్పి, పరిష్కారాలు తెల్పండి.**
**– ఎ. మహమ్మద్ రఫీక్, కోసిగి**

మీది పూర్వాభాద్ర 1వ పాదం; కుంభరాశి ; మకర లగ్నం. 2009 సెప్టెంబర్ నుంచి 2012 మే దాకా ఇబ్బందులుంటాయి అష్టమ శని ప్రభావం వల్ల ఏ పని చేసినా ఆటంకాలు తప్పవు. ప్రస్తుతం బుధుడిలో రవి నడుస్తున్నది. ఇది 2011 సెప్టెంబర్ దాకా సాగుతుంది. మీకు 2014 ఫిబ్రవరి నుంచి మంచి సమయం– బుధుడిలో రాహు దశ. అప్పుడు కూడా కొన్ని ఇబ్బందులుంటాయి. బుధ, రాహువులు రెండూ షష్ట అష్టకాలలో ఉన్నాయి.

*జాగ్రత్తలు:* ప్రతి మంగళవారం సందర్శనం. దక్షిణ ద్వారం మంచిది కాదు. డైమండ్ 11 సెంట్స్ ఎడమ చేతి మధ్య వేలికి ధరించాలి.

**నేను 18.01.83న ఉదయం 7గం॥ 15ని॥లకి జన్మించాను. నేను ఏ రత్నం ధరించాలి? నా రాశి, నక్షత్రం, లగ్నం, నా లక్కీ నెంబర్స్, కలర్స్ గురించి వివరించండి.**
**– ఎం. వీరయ్య, సికిందరాబాద్**

మీ నక్షత్రం శతభిషం 3వ పాదం; కుంభ రాశి, మకర లగ్నం. మీ లక్కీ నెంబర్స్ 5,6,8; లక్కీ కలర్స్– నీలం, పచ్చ, గులాబి. మీరు డైమండ్ ఎడమ చేతి మధ్య వేలికి ధరించాలి. మీకు 'ఈశాన్యం' పనికి రాని ద్వారం.

**నేను 2.10.77న రాత్రి 10గం॥7 05ని॥లకి పిప్పరలో జన్మించాను. నా రాశి, నక్షత్రం, లగ్నం తెలిపి నా వివాహ సమయం చెప్పండి.**
**– జె.శ్రీనివాసు, తణుకు**

మీ నక్షత్రం రోహిణి రెండవ పాదం, వృషభ లగ్నం, వృషభ రాశి. మీకు గురువులో శని నడుస్తున్నది. 2012 ఆగస్ట్ నుంచి 2014 నవంబర్ దాకా గురువులో బుధ దశ మొదలు. అది వివాహ సమయం. ముందుగా పచ్చ, నీలం కలిపి కుడి చేతి మధ్య వేలికి ధరించి, పడమర ద్వారం లేకుండా చూడండి.

**నేను ప్రేమించి వివాహం చేసుకున్న నా భార్య నా నుండి విడిపోయి పుట్టింట్లో ఉంది. నాకు ఆమె అంటే చచ్చేంత ప్రేమ. ఆమె పుట్టిన తేది 12.5.70; మేం కలిసి ఉంటామా? విడిపోతామా? పరిహారాలు చెప్పండి. మా వివాహ సమయం 23.3.87.**
**– కోలిపాక శ్రీనివాసు, బెల్లంపల్లి**

మీకు మీ భార్య మీద వల్లమాలిన అనురాగానికి సంతోషం. కానీ ఆమెవి, మీవి పుట్టిన సమయం, ఇతర వివరాలు పూర్తిగా చెప్తే మేం సహాయం చేయగలం. కేవలం తారీఖు చెప్తే చెప్పటం చాలా కష్టం. మీకు తెలిస్తే ఆమె జన్మ సమయం, వివాహ సమయం, స్థలం, సంవత్సరం అన్నీ తెలిపితే చాలా మంచిది.

**నేను పుట్టిన తేది 03.03.46; మధ్యాహ్నం 11.30 ని॥లు. నాకు పిత్రార్జిత ఆస్తి ఒక ఇల్లు విజయవాడలో కలదు. నేను జీవించి ఉండగానే నా సంతానానికి (3) ఇవ్వదలిచాను దానిని అమ్మి. ఇల్లు అమ్మాలంటే నా గ్రహబలం బాగుందా? పేచీల మధ్య, కొట్లాటలు లేకుండా అమ్మగలనా? తర్వాత ఎప్పటిలోగా స్వగృహం కొనే అవకాశం ఉంది?**
**– శివరామకృష్ణ శర్మ, విజయవాడ**

మీది శతభిషం 2వ పాదం; కుంభ రాశి; వృషభ లగ్నం. కేతువులో కుజుడు నడుస్తున్నది 2011 ఏప్రిల్ దాకా. పైగా 2009 నుంచి 2012 దాకా అష్టమ శని నడుస్తున్నందువల్ల అనేక చికాకులు ఉంటాయి. పైగా కేతువు లగ్నాత్తు 8వ ఇంట ఉండి ద్వితీయంలో కుజుడు, వ్యయాధిపతి రెండవ ఇంట ఉండి లగ్నాత్తు 8వ కేతువు వల్ల, అష్టమ కేతువు వల్ల పేచీలు తప్పవు. 2012 మే దాకా జాగ్రత్తలు తీసుకోండి. మీ ఇల్లు పశ్చిమ ముఖం అయినా, అష్టమ శని ప్రభావం వల్ల 2012 మే దాకా జాగ్రత్తగా ఉండాలి అమ్మకం విషయంలో!

మీ సందేహాలని క్లుప్తంగా (మనిషికి 1 ప్రశ్న మాత్రమే) ఈ క్రింది వివరాలు వ్రాసి పంపండి. (పుట్టిన తేదీ వివరాలు లేనివారు 108 లోగా ఒక సంఖ్య వ్రాసి పంపండి. ఇది ప్రశ్న పద్ధతి, మనిషికి ఒక్క ప్రశ్న మాత్రమే)

పేరు : ............................ పుట్టిన తేదీ : ............................

పుట్టిన సమయం : ...................... పుట్టిన వూరు (మండలం) : .............

ప్రశ్న : ............................

పై వివరాలతో కూడిన లెటర్‌ను ఈ క్రింది అడ్రస్‌కు పంపండి...

'భవిత' 'సూర్య' ఆదివారం సూర్యసౌధ, ప్లాట్ నెం: 22, రోడ్ నెంబర్: 5, జూబ్లీహిల్స్, హైదరాబాద్–33, ఫ్యాక్స్: 040 2360 0024. sunday@suryaa.com